దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేస్తున్న డిస్ట్రిక్ గవర్నర్, లయన్స్ సభ్యులు

ఆదర్శంగా రామగుండం లయన్స్ క్లబ్

- డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకటేశ్వర రావు

కోల్‌సిటీ, డిసెంబర్ 15: రామగుండం లయన్స్ క్లబ్ ఉమ్మడి జిల్లాకు ఆదర్శంగా నిలుస్తుందని డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా ఆదివారం రామగుండం లయన్స్ క్లబ్‌కు వచ్చిన ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు పీ మల్లికార్జున్, కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్ అధ్యక్షతన పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్లు, ప్యాడ్లు, దివ్యాంగుడికి ట్రైసైకిల్, మహిళకు కుట్టు మిషన్లు, మరో విద్యార్థికి సైకిల్‌ను గవర్నర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రామగుండం క్లబ్ సభ్యులు సమాజహిత కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లాలోనే ముందున్నారని అభినందించారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా మీల్స్ ఆన్ వీల్స్‌కు శ్రీకారం చుట్టి నిత్యాన్నదానం ద్వారా ఎంతో మంది ఆకలి తీరుస్తున్నారన్నారు. మొక్కలు నాటడం, వృద్ధులు, మహిళలకు వైద్య శిబిరాలు నిర్వహించడం, విద్యార్థులకు చేయూతనివ్వడంలో ఈ క్లబ్ ముందంజలో ఉందన్నారు. ఇక్కడ కేబినెట్ సభ్యులు, డిస్ట్రిక్ మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్‌కుమార్, జోన్ చైర్మన్ రాజేందర్, సీనియర్ సభ్యులు గంగాధర్, శరత్‌బాబు, వెంకటరెడ్డి, తిలక్ చక్రవర్తి, తానిపర్తి గోపాల్‌రావు, విజయలక్ష్మి, కళావతి, మనీషా అగర్వాల్, బంక రామస్వామి, వీరేశం, రవీంద్రాచారి, కోలేటి శ్రీనివాస్, భిక్షపతి, సురేశ్, రమణయ్య, సారయ్య, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు చేపడుతున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప

రైతు సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే విజయరమణారావు
- పెద్దపల్లి ఏఎంసీ ప్రమాణస్వీకారానికి హాజరు

పెద్దపల్లి, డిసెంబర్ 15: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆదివారం మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన చైర్‌పర్సన్‌గా ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్‌గా కూర మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులుగా ఆళ్ల సుమన్‌రెడ్డి (పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్), కొమ్ము కర్ణాకర్ (గౌరెడ్డిపేట), సోమ చంద్రయ్య(రాగినేడు), మాడగోని శ్రీనివాస్‌గౌడ్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య (కనగర్తి), వేగోళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్యపల్లి కనగర్తి), గౌస్ మియా (అందుగులపల్లి), గోపతి సదానందం(ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూరు), తిప్పారపు ప్రభాకర్(గూడెం), సరోత్తం రెడ్డి(పెద్ద బొంకూర్), ఎడ్ల మహేందర్(పెద్దపల్లి) ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆనంతరం వారిని ఎమ్మెల్యే సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాశ్‌రావు, తిరుపతిరెడ్డి, విండో చైర్మన్లు నరసింహారెడ్డి, చింతపండు సంపత్, నేతలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Kota Danalaxmi D/o. Sattaiah (before marriage) My Name was changded to DASARI VIJAYA W/o. DASARI VENUGOPAL (after marriage) H.No.11-5-51, Sundaraiahnagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

హామీలు అమలయ్యేనా?

- అమలుకు నోచుకోని అంగన్‌వాడీల ₹18వేల వేతనం పెంపు
- 10నెలలుగా అందని అద్దెలు
- పదోన్నతుల ఊసెత్తని కాంగ్రెస్ సర్కారు
- టీచర్లు, హెల్పర్ల వేతనం అంతంత మాత్రమే
- గత ప్రభుత్వం పెంచిన జీతాలతోనే సరిపెట్టుకుంటున్న వైనం

గోదావరిఖనిలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట దీక్షకు బైఠాయించిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు (ఫైల్)

కోల్‌సిటీ, డిసెంబర్ 15: చిన్నారులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందించడంతోపాటు ప్రభుత్వ కార్యక్రమాలలో కూడా తమ సేవలను అందిస్తున్న అంగన్‌వాడీలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆగమాగం అవుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అతీగతి లేదు. పైగా 10 నెలలుగా అద్దెలు రావడం లేదు.. ₹18వేల వేతనం పెంపు ఇంకా హామీగానే ఉండిపోయింది. ఇక పదోన్నతుల ఊసే ఎత్తకపోగా, సమస్యల వలయంలో అంగన్‌వాడీ కేంద్రాలు కొట్టుమిట్టాడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు పెరిగిన వేతనాలతోనే టీచర్లు, ఆయాలు నెట్టుకొస్తున్నారు. టీచర్లు, హెల్పర్ల పదోన్నతుల విషయాన్నే సర్కారు మరిచిపోయింది. ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారన్న గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.

10 నెలలుగా అద్దెలు బంద్

కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన నాటినుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు రావడం లేదు. జిల్లాలోని ఒక్క రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోనే దాదాపు 200కి పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, అద్దెల భారంతో టీచర్లు నానా ఇబ్బందిపడుతున్నారు. తమ వేతనంలో నుంచి పోనూ ఇంకా బయట అప్పు చేసి అద్దెలు చెల్లిస్తున్నారు. పై అధికారులను అడిగితే రేపోమాపో చెల్లింపులు జరుగుతాయంటూ మాటలతో నెట్టుకొస్తున్నారు. కొన్ని చోట్ల అద్దెలు చెల్లించడంలో ఆలస్యం కారణంగా టీచర్లు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు.

వేతనాల పెంపు ఊసే లేదు

తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ టీచర్ల వేతనాలు ₹18వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఊసేలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు వేతనాలు పెరిగాయి. నాడు టీచర్ల వేతనం ₹7,500 ఉండగా బీఆర్ఎస్ హయాంలో ₹13,500, హెల్పర్ల వేతనం ₹7,800 వరకు పెంచారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ₹18వేలు చేస్తామని చెప్పడంతో ఆశతో ఓట్లు వేసిన టీచర్లు నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికైనా వేతనాలు పెంచాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నారు.

ఆర్థిక ప్రయోజనాలు అంతంతే..

టీచర్లు, హెల్పర్లకు ఉద్యోగ విరమణ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. 65ఏండ్లు వయస్సు నిండిన టీచర్లు, హెల్పర్లు ఉద్యోగ విరమణ పొందితే వారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామంటూ ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్‌కు ₹2లక్షలు, హెల్పర్‌కు ₹లక్ష బెనిఫిట్‌గా ఇస్తామని చెప్పింది. అది కూడా సక్రమంగా అమలు కావడం లేదని తెలుస్తోంది. ఇంకా పదోన్నతుల కల్పనలో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు.

రోడ్డెక్కుతున్న టీచర్లు, హెల్పర్లు

గత పదేళ్లలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఏనాడూ రోడ్డెక్కిన దాఖలాలు లేవు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టీచర్లు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టులో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. అవకతవకలకు తోడు టీచర్లు, హెల్పర్లపై తీవ్రమైన పని ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆవేదన చెందుతూ ఇటీవల మూడు రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలను బంద్ చేసి కార్యాలయ ఆవరణలో దీక్షలు చేపట్టారు. అయినప్పటికీ వారి గోడును వినేవారే కరువయ్యారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

ఫర్టిలైజర్‌సిటీ:రక్ష కేంద్రం వద్ద బందోబస్తుపై అధికారులతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

పెద్దపల్లి, డిసెంబర్ 15: జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జే అరుణశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం జిల్లాలోని 18పరీక్ష కేంద్రాల్లో 9,018 మంది అభ్యర్థులకు గానూ ఉదయం 4,410మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4,450 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4,568 మంది గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ వెల్లడించారు.

కేంద్రాలను పర్యవేక్షించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, డిసెంబర్ 15: గ్రూప్-2 పరీక్ష ఆదివారం తొలి రోజు గోదావరిఖని పట్టణం, ఎన్టీపీసీలో ప్రశాంతంగా జరిగింది. కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కేంద్రాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పర్యవేక్షించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతి ఇవ్వలేదు. గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 624మందికి గానూ 342మంది, బాలికల పాఠశాలలో 456మందికి గానూ 257, ఉర్దూ మీడియం పాఠశాలలో 120 మందికి గానూ 51, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో 462మందికి 209మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 480మంది కి గానూ 247, ఎన్టీపీసీ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 208మందికి 82, సెయింట్ క్లేర్ పాఠశాలలో 360మందికి 180మంది పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన సెకండ్ సెషన్ పరీక్షకు పలువురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు. బందోబస్తులో ఎగ్జామ్ పోలీస్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, వన్‌టౌన్ సీఐ-2 రవీందర్, ఉన్నారు.

రామగిరి డిసెంబర్ 15: మంథని జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 932 మంది అభ్యర్థులకు గానూ ఉదయం 492 మంది హాజరు కాగా, 440మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో 489 మంది హాజరుకాగా, 443మంది హాజరుకాలేదు. ఏడుగురు అంగవైకల్యం గల అభ్యర్థులకు అధికారులు ప్రత్యేక సహాయకులతో పరీక్షలు రాయించారు.

నేడు జూలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

కమాన్‌పూర్, డిసెంబర్ 15: జూలపల్లిలోని యాదవ సంఘం భవనంలో యాదవ కమ్యూనిటీ ఆధ్వర్యంలో సోమవారం మెడికవర్ కరీంనగర్ దవాఖాన వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జనరల్ ఫిజీషియన్ డా ఆర్ నాగరాజు, అర్థోఫిడిషియన్ డా సీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యం

మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్, డిసెంబర్ 15: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ఎమాట్-2024 పేరిట మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్టును నిర్వహించగా, విశేష స్పందన లభించింది. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 517మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, పోటీలు నిర్వహణతో విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందుతుందన్నారు.

రేపు ఖనిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

కోల్‌సిటీ, డిసెంబర్ 15: గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 17న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాల్సన్ రాజు, డైరెక్టర్ జయప్రకాశ్ ముఖ్య ప్రసంగీకులుగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ముఖ్యతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. క్రైస్తవులు, విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు పనులు పూర్తయ్యేనా?

- ఆగుతూ.. సాగుతున్న నిర్మాణాలు
- ఇబ్బందుల్లో వాహనదారులు

వెంకట్రావ్‌పల్లి వద్ద కొనసాగుతున్న రోడ్డు పనులు

జూలపల్లి, డిసెంబర్15: జూలపల్లి నుంచి పెద్దపల్లి వెళ్లే ప్రధాన రహదారి పునర్నిర్మాణ పనుల్లో వేగం పెరుగడంలేదు. దాదాపు సంవత్సర కాలం నుంచి డబుల్ రోడ్డు పనులు ఆగుతూ సాగుతూ కొనసాగుతున్నాయి. కాచాపూర్ నుంచి లోకపేట దాకా ఐదు కిలోమీటర్ల రహదారి పనులు ఐదు నెలల నుంచి నత్తనడకన చేపడుతున్నారు. ప్రభుత్వం ₹12కోట్లు మంజూరు చేసింది. రోడ్డుకిరువైపులా చెట్లు తొలగించి అక్కడక్కడా పాతతారును తవ్వి మొరంతో నింపి విస్తరించారు. రోడ్డుపై దుమ్ము, ధూళితో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. అలాగే జూలపల్లి-కాచాపూర్ వరకు ఏడాది గడిచినా డబుల్ రోడ్డు విస్తరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయా యి. ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులకు ₹19కోట్లు మంజూరు చేసింది. రోడ్డుపై కంకర తేలి, పగుళ్లు పడి అధ్వానంగా మారింది. రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

జనరల్ బాడీ సమావేశం

రామగిరి, డిసెంబర్ 15: లయన్స్ క్లబ్ సెంటినరీకాలనీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ సెక్రటరీ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ రాజేందర్, రీజనల్ జోన్ చైర్మన్ సంపత్‌రావు హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ ఏడాదిలో చేసిన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం డిస్ట్రిక్ గవర్నర్ క్లబ్ ప్రాముఖ్యతను వివరిస్తూ.. ప్రతి గ్రామంలో కంటి, డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి పేదలకు సాయం చేయాలన్నారు. ఇక్కడ సీడీఎస్ చంద్రప్రకాశ్, డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, డా శరణ్య మారుతి, ఆసం తిరుపతి ఉన్నారు

కార్యాలయం ప్రారంభం

పాలకుర్తి, డిసంబర్ 15: జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం, మండల కార్యాలయాన్ని ఆదివారం బసంత్‌నగర్‌లో ప్రారంభించారు. మండల శాఖ కార్యాలయంలో మ్యారేజీ బ్యూరోను ప్రారంభించారు. ప్రతి ఆదివారం కార్యాలయంలో అవసరం ఉన్న పద్మశాలీ కుటుంబీకులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ఉత్తమ ఉద్యోగి బూర్ల వెంకటేశంను మండల కార్యాలయంలో సన్మానించారు. ఇక్కడ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షుడు తాటిపాముల రమేశ్, సహాయ కార్యదర్శులు వేముల సతీశ్‌కుమార్, కన్నం తిరుపతి, తాటిపాముల దత్తాద్రి, బూర్ల వెంకటేశం, ఆడెపు వెంకటేశ్వర్లు, తాటిపాముల కిషన్, తిరుపతి, లక్ష్మణ్, పృథ్వీరాజ్, రవీందర్, కనకయ్య, వెంకటేశ్, తిరుమల, రాజేశం, వేణుగోపాల్, పోషాలు, శ్రీనివాస్, మల్లేశ్, రామకృష్ణ, సందీప్, కోలిపాక సుజాత మల్లయ్య, కుడికాల రవి, మారుతి, తదితరులు ఉన్నారు.

దంత పరీక్షలు చేయించుకోవాలి

సుల్తానాబాద్, డిసెంబర్ 15: సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తరుచూ దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత పల్లె దంత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరుచూ దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇక్కడ డీడీఎస్ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజగజవెల్లి, లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేశ్, నోములు వేణుగోపాల్, నాగమల్ల ప్రశాంత్‌కుమార్, పల్ల అనిల్‌కుమార్ ఉన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విజ్ఞాన యాత్రలో విద్యార్థులు

ఓదెల, డిసెంబర్ 15: హరిపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన, విహార యాత్రకు తరలివెళ్లారు. కొలనుపాకలోని ప్రసిద్ధ జైన మందిరం, శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి, స్వర్ణగిరి దేవాలయాన్ని విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా సందర్శించినట్లు పేర్కొన్నారు. తరగతుల్లో చెప్పిన విషయాలు పత్రక్ష్యంగా చూసినప్పుడు విద్యార్థులు పూర్తిగా అవగాహన పెంచుకుంటారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు వికాసం పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. హెచ్ఎం మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సూత్రాల శ్రీనివాస్, పావని, హేమలత, హైమావతి, తోట రాజు, తదితరులు యాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.

యాదగిరిగుట్ట ఆలయం వద్ద విద్యార్థులు, టీచర్లు

హామీలు వెంటనే అమలు చేయాలి

మంథని, డిసెంబర్ 15: ఆశ కార్యకర్తలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్, అశోక్, మహేందర్ డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం ఈ నెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బస్సు జాత కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంథనిలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఆశ కార్యకర్తలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. బస్సు జాత కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 15: రాఘవాపూర్‌లో ఆదివారం పెద్దపల్లికి చెందిన ఎంఎంఎస్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో పాల్గొన్న దాదాపు 100మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక్కడ డాక్టర్ మోహిన్‌పాషా, ఏఎన్ఎం ప్రీతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

సుల్తానాబాద్, డిసెంబర్ 15: ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్ మాదిగ మండిపడ్డారు. ఆదివారం సుల్తానాబాద్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న కరీంనగర్‌లో నిర్వహించే అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా నుంచి మాదిగ ఉపకులాలు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జనవరి 27న హైదరాబాద్‌లో వెయి గొంతుకలు, లక్ష డప్పులతో ప్రదర్శన ఉంటుందన్నారు. ఇక్కడ మండల కన్వీనర్ కనకం శంకర్, క్యాదాసి చంద్రమౌళి, ఎనగందుల నాంపల్లి, మానిక్ బాయ్, రాజయ్య, వివేక్, దేవదాస్, శంకర్, శ్రీను, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 15: మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రొగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్యయాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. 010 పద్దు కింద వేతనాలు అందించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట ఒకరోజు రిలేదీక్ష చేపట్టి, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందిస్తామన్నారు. వచ్చే నెల జనవరి 4న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్, ప్రధాన కార్యదర్శి పోచయ్యయాదవ్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధూకర్, శైలజ

మంథని, డిసెంబర్ 15: పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దంపతులు ఆదివారం పరామర్శించారు. బోయినిపేటకు చెందిన సంగినవేని పోచం ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి నివాళులర్పించారు. అదే విధంగా పోచమ్మవాడలో పిల్లి సాయికిరణ్ ఇటీవల మృతి చెందగా, సదరు కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, గొబ్బూరి వంశీ, తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలు

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 15: పట్టణంలోని కమ్యూనిటీ హాల్‌లో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రెండో జిల్లా స్థాయి డ్రాయింగ్, ఫోక్ డాన్స్ పోటీలు ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి 18 పాఠశాలలకు చెందిన సుమారు 800మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు విజయానంద్, రాజయ్య, మాటేటి సంజీవ్, ఉమామహేశ్వర్, కుమార్, వెంకటరెడ్డి, రామ్మూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, పోషకుడు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

దీక్షాపరులకు